www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
07.02.2024
సంపుటి:2 సంచిక:113

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## కూతురు బ్రెయిన్‌డెడ్..
### దుఃఖాన్ని దిగమింగుతూ ప్రాణదానం

- కిడ్నీలు, కాలేయం, మూత్రపిండాలు, కళ్లు దానం..
- కర్నూలుకు చెందిన పావని లత బ్రెయిన్ డెడ్



## కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ షురూ!

- యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తున్న సీఎం రేవంత్
- దెబ్బకు ఒక్కొక్కటిగా రాలుతున్న గులాబీ రేకలు..
- రాజకీయ ప్రత్యర్థులపై తనదైన శైలిలో పంజా
- పాత నాయకులను రప్పించేందుకు 'హస్తం' ప్లాన్
- పార్టీలో చేరిన పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత
- క్యూలో భారీగా బీఆర్ఎస్ నేతలున్నట్లు వార్తలు?
- కాపాడుకునేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎత్తులు

**అస్సలు తగ్గొద్దు..**
ముఖ్యనేతలకు రేవంత్ కీలక సూచనలు

"బీఆర్ఎస్ వ్యాఖ్యలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఒకవైపు కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ వరుసగా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే.. ఆ వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఇప్పటికే కాంగ్రెస్ నేతలు చాలా సందర్భాల్లో ప్రతిఘటిస్తున్నారు.. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను బలహీనపరుస్తూ పలువురు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు వరుసగా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో భేటీ అవుతున్నారు.. కొద్దిరోజుల కిందనే పలువురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆన్ రికార్డులో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కలిశాం.. అంటూ ఏదో కవరింగ్ ఇచ్చుకున్నా అసలు విషయం మాత్రం వేరే ఉన్నట్టు పార్టీలో గుసగుసలు వినిపిస్తునాయి.. ఇక పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత మరో అడుగు ముందుకు వేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి బీఆర్ఎస్ కు గట్టి షాక్ ఇచ్చారు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల ముందర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గేట్లెత్తిందా? ఆపరేషన్ ఆకర్ష్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందా? అంటే.. అవుననే అనిపిస్తోంది.. జరుగుతున్న పరిణామాలు చూస్తోంటే.. వివిధ కారణాలతో హస్తం గూటి నుంచి కారెక్కిన పాత నాయకులను తిరిగి రప్పించడంపై హైకమాండ్‌సీరియస్‌గా ఫోకస్‌పెట్టినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు.. రాజకీయ ప్రత్యర్థులపై పంజా గట్టిగానే విసరాలని సీఎం డిసైడ్‌అయినట్లు ప్రచారం జరుగుతోంది. దాని చుట్టూనే ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చ మొదలైంది. ఢిల్లీ టూర్‌లో పెద్దపల్లి ఎంపీ నేతకాని

..మిగతా 2 లో



## ఎంతవరకైనా సిద్ధం..

- కాంగ్రెస్‌కు తెలివి లేదని మండిపాటు
- సీఎం రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులపై అవగాహన లేదని వ్యాఖ్య
- ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకే నష్టం
- బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు
- కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించిన గులాబీ బాస్
- 13న నల్లగొండలో భారీ బహిరంగ సభ.. ప్రజలకు నిజాలు చెప్తామని వెల్లడి
- బీఆర్ఎస్‌ను టచ్ చేయటం ఎవరి తరం కాదని వ్యాఖ్య
- మూడు నెలల తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన మాజీ సీఎం
- తెలంగాణ భవన్‌లో కేఆర్ఎంబీ అంశంపై బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ

**బీఆర్ఎస్‌ను టచ్ చేయలేరు**

బీఆర్ఎస్ హయాంలో కేంద్రానికి ఎప్పుడూ తలొగ్గలేదని కేసీఆర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బెదిరించినా.. అవసరమైతే ప్రభుత్వాన్ని రద్దు చేస్తాం తప్ప ప్రాజెక్టులను అప్పగించమని తెగేసి చెప్పామన్నారు. కావాలంటే.. రాష్ట్రపతి పాలన పెట్టుకో కానీ ప్రాజెక్టులను అప్పగించే ప్రసక్తే లేదని చెప్పినట్టు గుర్తు చేశారు. ఎంతో మంది హేమా హేమీలను ఎదుర్కొన్న చరిత్ర తమ పార్టీకి ఉందని.. బీఆర్ఎస్‌ను టచ్ చేయటం ఎవరి తరం కాదన్నారు. ముందు ముందు ఏం జరుగుతుందో చూద్దామని కేసీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేయాలో తనకు బాగా తెలుసని.. ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమని.. గులాబీ బాస్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే బీఆర్ఎస్ పార్టీకి ముఖ్యమని కేసీఆర్ తెలిపారు.

**హైదరాబాద్,విశాలభారతి:**

బీఆర్ఎస్‌కు పోరాటం కొత్త కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే అంతిమంగా మనకు ముఖ్యమని బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన గులాబీ అధినేత కేసీఆర్.. సుమారు మూడు నెలల తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చారు. కేఆర్ఎంబీ అంశంపై మంగళవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల ప్రజాప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. అనంతరం మీడియాకు ఓ లేఖను విడుదల చేశారు.

**సీఎంకు అవగాహన లేకే అప్పగింత**

సీఎం రేవంత్‌రెడ్డికి ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేదని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టం కూడా వాళ్లకు తెలియదన్నారు. ప్రాజెక్టులపై కేంద్రం పెత్తనం వస్తే రాష్ట్రం అడుక్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో.. ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదని స్పష్టం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేక ప్రాజెక్టులను అప్పగించడానికి ఒప్పుకున్నారని కేసీఆర్ మండిపడ్డారు.

**సున్నం వేయాలన్నా పర్మిషన్ కావాలి**

కేఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులు వెళ్తే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. చివరికి డ్యాంకు సున్నం వేయాలన్నా

..మిగతా 2 లో



### ఒక్క అబద్ధం ఆడని కారణంగా
## ప్రతిపక్షంలో కూర్చున్నా

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై అసెంబ్లీలో సీఎం జగన్ ప్రసంగం
- చంద్రబాబు కేవలం వాగ్దానాలు మాత్రమే చేస్తారు

..మిగతా 2 లో

## గ్రూప్ 1 అభ్యర్థులకు గుడ్ న్యూస్

- మరో 60 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- ఆర్థిక శాఖ అనుమతులు
- వివిధ శాఖల్లో భర్తీకి ప్రభుత్వం ఆదేశం

**విశాలభారతి,హైదరాబాద్:**

గ్రూప్ 1 పోస్టులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరో తొమ్మిది శాఖల్లో 60 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతులు ఇచ్చింది. కొత్తగా అనుమతిచ్చిన ఉద్యోగాల్లో 24 డీఎస్పీ, 19 ఎంపీడీవో, నాలుగు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంటెండ్, మూడు డిప్యూటీ సూపరింటెంటెండ్ ఆఫ్ జైల్స్, మూడు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, మూడు డిప్యూటీ కలెక్టర్, రెండు జిల్లా పంచాయతీ అధికారి, ఒక అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, ఒక జిల్లా రిజిస్ట్రార్ పోస్టులు ఉన్నట్లు సర్కార్ స్పష్టం చేసింది. త్వరగా గ్రూప్ 1కు సంబంధించిన నోటిఫికేషన్, షెడ్యూల్‌ను జారీ చేసి నియామక ప్రక్రియ ప్రకటించాలని టీఎస్‌పీఎస్సీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. 2022లో వివిధ శాఖల్లోని 503 పోస్టుల కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. అదే ఏడాది అక్టోబరు 16న ప్రిలిమినరీ నిర్వహించగా, ప్రశ్నపత్రం లీక్ కావడంతో పరీక్ష రద్దయింది. గతేడాది జూన్ 11న మరోసారి నిర్వహించిన ప్రిలిమ్స్‌ను హైకోర్టు రద్దు చేసింది. మళ్లీ టీఎస్‌పీఎస్సీ ఈ పరీక్షను నిర్వహించాలని ఆదేశించింది. ప్రభుత్వం మారిన నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ పరీక్ష నిర్వహిస్తారా లేక సుప్రీంకోర్టులో కేసు కొనసాగిస్తారా తేలాల్సి ఉంది.






## 'మూసీ రివర్ ఫ్రంట్'కోసం కంపెనీల క్యూ

- సీఎం రేవంత్‌రెడ్డితో పలు కంపెనీల ప్రతినిధులు భేటీ
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చర్చలు
- ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్ రూపు రేఖలు చేంజ్
- సింగపూర్ మెయిన్ హార్టెడ్ కంపెనీతో సీఎం భేటీ..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. మంగళవారం సెక్రటేరియట్‌లో పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయి పర్యటనల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయిలోని పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో సీఎం

..మిగతా 2 లో



### ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే..
## జగన్ మైండ్ బ్లాక్ అవ్వాలి

- రా కదలిరాలో చంద్రబాబు
- జగన్‌ను నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకే
- వాలంటీర్లు మేము వ్యతిరేకం కాదు

..మిగతా 2 లో

## నీళ్ల గురించి మాకు తెలుసు..
### అందుకే శ్రీశైలం, సాగర్‌కట్టాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైర్
- మాకు ప్రాజెక్టులు కట్టుడే తెలుసు..
- కోట్ల రూపాయలు కొల్లగొట్టుడు తెల్వది
- ఇరిగేషన్ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- కేసీఆర్, జగన్ కలిసి నీటివాటాలపై కుట్రలు
- నల్గొండ సభలోపే చాలా మంది హస్తం గూటికి..
- ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 'నీళ్ల గురించి మాకు తెలుసు.. అందుకే నాగార్జున సాగర్, శ్రీశైలం లాంటి నేటికీ చెక్కు చెదరని ప్రాజెక్టులు కట్టాం.' అన్నారు. 'మీకు తెలియకపోవడంతోనే 'కాళేశ్వరం' కట్టిన రెండేండ్లకే కూలిపోతోందని ఎద్దేవా చేశారు. ఇక.. బీఆర్ఎస్ నిర్వహించే నల్గొండ సభ కంటే ముందే కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు.

**కాళేశ్వరంతో తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం**

నల్గొండలో సభ పెట్టడం కాదని.. సీఎం కేసీఆర్ కృష్ణా







..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ షురూ!

**మొదటిపేజీ తరువాయి**

వెంకటేశ్, కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కారుదర్శి కేసీ వేణుగోపాల్ తో కండువా కప్పించారు సీఎం రేవంత్‌రెడ్డి. అదే సమయంలో మన్నె జీవన్ రెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ టిక్కెట్ కోసం ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం. ఈ పరిణామాన్ని .. ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపినట్టుగానే చూడాలంటున్నాయి రాజకీయ వర్గాలు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో 12 ఎంపీ సీట్లు గెలవాలన్న కసిగా ఉంది తెలంగాణ కాంగ్రెస్
సీఎంగా రేవంత్‌రెడ్డి ఎదుర్కోబోతున్న తొలి ఎన్నిక కావడంతో ఆయనకు కూడా ఇది సవాల్‌గా మారినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో అధికారం లోకి రావడం ఒక ఎత్తయితే వచ్చిన అధికార బలంతో పార్టీకి ఎక్కువ ఎంపీ సీట్లు గెలిపించి ఇవ్వడమన్నది మరో ఎత్తుగా భావిస్తున్నాయి రాజకీయవర్గాలు. సీఎంకి ఇది మేజర్ టాస్క్ కాడంతో చేరికలు ఇంకా పెరిగే అవకాశం ఉందంటున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి నాయకులు కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నట్టు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి వెంకటేశ్ నేతతో పాటు.. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న మర్రి జనార్దన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ రాములు కూడా కాంగ్రెస్‌కు క్యూలో ఉన్నారనే టాక్ మొదలయింది. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా గులాబీ కండువా తీసు పక్కన పెట్టేశారు. ఇప్పుడాయన మూడు రంగుల కండువా కప్పుకోవడం ఎప్పుడన్నది మాత్రమే తేలాల్సి ఉంది.ఇక, రంగారెడ్డి జిల్లా నుంచి మాజీ మంత్రి మహేందర్ రెడ్డి కూడా పార్టీ మారతారన్న ప్రచారం ఉంది. మరో సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి మీద కూడా రూమర్స్ నడుస్తున్నాయి. రంజిత్ రెడ్డి కారు దిగేయడానికి సిద్ధంగా ఉన్నారన్న ప్రచారం గట్టిగానే జరుగుతోంది. ఎంపీతోపాటు ఆయనకు సన్నిహితంగా ఉండే మరో నేత కూడా కాంగ్రెస్ గూటికి చేరతారన్న చర్చ జరుగుతోంది రాజకీయవర్గాల్లో. మొత్తంగా ప్రస్తుత వాతావరణాన్ని చూస్తుంటే . బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు భారీగానే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు పరిశీలకులు. మరి కొందరు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరి గులాబీ రేకులు ఎన్ని రాలిపోతాయో, అలా రాలకుండా పార్టీ హైకమాండ్‌ఏం ట్రీట్ మెంట్ ఇస్తుందో చూడాలె..

# అస్సలు తగ్గొద్దు..

**ముఖ్యనేతలకు రేవంత్ కీలక సూచనలు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ముఖ్యనేతలకు సీఎం రేవంత్ రెడ్డి అస్సలు తగ్గొద్దంటూ పలు కీలక సూచనలు చేశారు. కాళేశ్వరం కుంగిపోవడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. 2 లక్షల మందితో నల్లగొండ పార్లమెంట్ పరిధిలో సభ పెట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. అయితే ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీని పిలవాలని నిర్ణయించారు. 13 సీట్లకు తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవడానికి కృషి చేయాలని రేవంత్ తీర్మానించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ హరీశ్ చౌదరి, మంత్రులతో పాటు ఇతర పీఈసీ, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# 'మూసీ రివర్ ఫ్రంట్'కోసం కంపెనీల క్యూ

**మొదటిపేజీ తరువాయి**

ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తదుపరి సంప్రదింపుల్లో భాగంగా హైదరాబాద్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ, మూసీ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు వివిధ కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా సింగపూర్‌కు చెందిన మెయిన్‌హార్డ్‌ట్ కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో తాము చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు హైదరాబాద్‌లోని మూసీ డెవెలప్మెంట్‌కు అనుసరించాల్సిన ప్రాజెక్టుల నమూనాలపై పవర్ పాయింట్ ప్రజంటెషన్ ఇచ్చారు. హైదరాబాద్ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే రైలు మార్గాల విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. వాటికి అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ నమూనాలు రూపొందించాలని సూచించారు. మెయిన్ హార్ట్జ్ గ్రూప్ సీఈవో ఒమర్ షహజాద్, సురేష్‌చంద్ర తో పాటు ప్రతినిధి బృందం సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# నీళ్ల గురించి మాకు తెలుసు..

**మొదటిపేజీ తరువాయి**

జలాలపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరంతో తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. 'తప్పు చేసిన వారిని బొక్కలో వేస్తాం. కేసీఆర్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి. మేం అడిగిన ప్రశ్నలకి కేసీఆర్ సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ వల్ల తెలంగాణకి తీవ్రమైన నష్టం కలిగింది. అట్టహాసంగా చేసిన ప్రాజెక్టులు కులిపోతున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో కాళేశ్వరంపై వచ్చిన విజిలెన్స్ రిపోర్ట్‌ను ప్రవేశ పెడతాం' అని మంత్రి ఉత్తమ్ తెలిపారు. 'మాకు నీళ్లు వృథాకాకుండా కాపాడడం తెలుసు.. కానీ కోట్లు కొల్ల గొట్టడం కేసీఆర్ కి తెలుసు' అని అన్నారు. కాళేశ్వరం మీద ఇప్పటి వరకు ఎందుకు నోరు మెదపలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్‌కాళేశ్వరం.. మేడిగడ్డ మీద ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కేసీఆర్, జగన్ కలిసి తెలంగాణకు రావాల్సిన నీటి వాటా పై కుట్ర చేశారని ఆరోపించారు. కేసీఆర్ ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించారని అన్నారు. బోర్డుకు కేసీఆర్ సర్కార్ నిధులు ఇచ్చిందని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ కు ఓకే చెప్పేందుకే కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ కు పోలేదని అన్నారు.
వీరిద్దరు రహస్యంగా కలిసిన కొన్ని రోజులకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభమైందని చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకి రూ. 27 వేల 500 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి కల్వకుర్తి, బీమాసాగర్, కోయిల్ సాగర్, ఎస్ఎల్బీసీ పూర్తి చేయలేదని విమర్శించారు. రూ. 95 వేల కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని అన్నారు. ఉద్యమ సమయంలో హరీశ్ రావు, కేసీఆర్ బ్లాక్ మెయిల్ చేశారని ఆరోపించారు. హరీశ్ రావు వేరే వాళ్ల సావుకు కారణం అయ్యారని ఫైర్అయ్యారు.

**నల్గొండ సభలోపే.. చాలా మంది కాంగ్రెస్‌లోకి!**

కేసీఆర్ తెలివి తక్కువోడు కాబట్టే కాళేశ్వరం కుప్పకూలిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఉంటదో, ఊడుతదో నాలుగు రోజుల్లో తెలుస్తుందని అన్నారు. కేసీఆర్ వైఖరి వల్ల తెలంగాణ కు తీవ్ర నష్టం జరిగిందని, నల్లగొండ సభ పెట్టే లోపే చాలా మంది కాంగ్రెస్‌లో చేరుతారని తెలిపారు.

# ఆ కాల్పుల పాపం ముమ్మాటికీ కాంగ్రెస్ దే

- **60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆదివాసులను పట్టించుకోలేదు**
- **గిరిజనుల ఓట్ల కోసమే ఇంద్రవెల్లిలో రేవంత్‌రెడ్డి సభ**
- **తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ని వదిలిపెట్టం**
- **మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

**విశాలభారతి,హైదరాబాద్:**



దాదాపు 40 ఏళ్ల క్రితం అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా అంజయ్య ఉన్న సమయంలోనే ఇంద్రవెల్లిలో ఆదివాసులను బలి తీసుకున్నారని, నాటి ఇంద్రవెల్లి కాల్పుల పాపం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంద్రవెల్లి పోలీస్ కాల్పుల ఘటనను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిందన్నారు. ఈ మారణకాండలో 250 మందికి పైగా ఆదివాసులు మరణించారన్నారు. గత చరిత్ర తెలియని ఇప్పటి కాంగ్రెస్ నేత, సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఇంద్రవెల్లిలో సభ నిర్వహించి అమరులకు నివాళులు అర్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు ఆదివాసులను పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం గిరిజనుల ఓట్ల కోసమే ఇంద్రవెల్లిలో రేవంత్‌రెడ్డి సభ పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన, ఆదివాసీ గూడేలు అభివృద్ధి చెందాయని ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అడవి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సారథ్యంలోని గత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. తండాలను, గూడేలను పంచాయతీలుగా మార్చి 'మా ఊళ్లోమా రాజ్యం' నినాదాన్ని సాకారం చేశామన్నారు. విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను మెరుగు పర్చడమే కాకుండా మారుమూల పల్లె బడుల్లో ఆంగ్ల విద్యను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు

# ప్రతీ పైసా పేదల సంక్షేమం కోసమే..

- **ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**
- **సీఎస్సార్‌ఫండ్స్‌వినియోగంపై చర్చ**
- **ఉన్నత స్థాయి వ్యక్తులు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

సీఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా వచ్చే ప్రతీ పైసా నిరుపేదల సంక్షేమం, సమాజ పురోగతికి వినియోగించేందుకు నిజాయితీగా ప్రయత్నిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో తనను మర్యాదపూర్వకంగా కలిసిన ఏడీపీ కంపెనీ ప్రతినిధులతో సీఎస్సార్‌ఫండ్స్ వినియోగంపై చర్చించారు. సమాజం నుంచి లబ్ధిపొంది ఉన్నత స్థానాలకు చేరుకున్న వ్యక్తులు, సంస్థలు సమాజంలో అట్టడగున ఉన్న ప్రజల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వానికి సహకరించాలని... ఇది మన సమాజమని.. మనమే ప్రగతికి తోడుగా నిలవాలని ఆయన కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఏడీపీ కంపెనీ ఇండియా జనరల్ మేనేజర్ విజయ్ వేములపల్లి, ఏడీపీ ఇండియా హెడ్‌ఆర్ హెడ్ వెంకటేష్, ఎస్పీ రెడ్డి, సందీప్, తుల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంతవరకైనా సిద్ధం..

**మొదటిపేజీ తరువాయి**

బోర్డు పర్మిషన్ తీసుకోవాల్సిన దుస్థితి వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి పోరాటం చేయడం కొత్తమే కాదని.. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించకూడదనే తమ పోరాటమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కారుకు తెలివి లేదని.. ఆ పార్టీ తీసుకున్న నిర్ణయం రైతుల సాగునీటి హక్కులకు గొడ్డలిపెట్టు లాంటిదన్నారు.

**మరో ప్రజా ఉద్యమం**

నల్గొండ జిల్లాలో ఈ నెల 13న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేసీఆర్ తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా.. సభను ఏర్పాటు చేసి తీరుతామని, వాస్తవాలను ప్రజలకు చెప్తామని కేసీఆర్ తెలిపారు. రాష్ట్ర హక్కులు కాపాడేందుకు ఎంతకైనా పోరాడుతామన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నా కేసీఆర్... ప్రజా క్షేత్రంలోనే ప్రభుత్వ వైఖరిని ఎండగడతామన్నారు. మరో ప్రజా ఉద్యమంతో తెలంగాణ ప్రజల హక్కులు కాపాడుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.



**తిరుపతిరెడ్డితో ముజీబ్‌భేటీ**

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ముజీబ్‌మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో బలమైన తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యోగులు తమ వంతు కృషి తప్పక చేస్తారని హామీ ఇచ్చారు.

-విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

# వైఎస్సే మమ్మల్ని ఏం చేయలేకపోయారు..మీరెంత

- **నల్గొండ నుంచే మరో ఉద్యమం మొదులపెడతాం**
- **కృష్ణా నీటి వాటాను తేల్చే వరకు పోరాటం ఆగదు**
- **చిన్న పగుళ్ల గురించి అతిగా మాట్లాడుతున్నారని మండిపాటు**
- **రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్**
- **బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్,విశాలభారతి:**



తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు లాంటి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేంద్రం త్వరగా తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వాటా తేల్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నీటి కేటాయింపులపై ఆరు నెలల్లో ట్రైబ్యునల్ తీర్పు వెలువడాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఆ సమావేశంలో కృష్ణా ప్రాజెక్టుల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగింత లాంటి పెద్ద విషయాన్ని వదిలేసి ఎక్కడో చిన్న పగుళ్ల గురించి అతిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి గురువు వైఎస్సే మమ్మల్ని ఏం చేయలేకపోయారని అన్నారు. తెలంగాణ భవన్లో కృష్ణా నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీ నాయకుల సమావేశం జరిగింది. అనంతరం నిరంజన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

**తెలంగాణ ప్రజలకు జీవన్మరణ సమస్య**

కాంగ్రెస్ సర్కార్ ఎవరినీ సంప్రదించకుండానే ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించారు. 10 ఏళ్లు అవుతున్నా నీటి కేటాయింపులే కేంద్రం ఇంకా తేల్చలేదు. కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయం వల్ల రాష్ట్రం నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నందున ప్రధాన ప్రతిపక్షంగా పోరాటం చేస్తాము. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చేవరకు తమ పోరాటం కొనసాగుతుంది. తాగునీరు వాడుకోవాలన్నా, విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నా కేంద్రాన్ని అభ్యర్థించాల్సిందే. తెలంగాణ ప్రజలకు జీవన్మరణ సమస్య మరోమారు తెరపైకి వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలి. ప్రాజెక్టులు అప్పగించేందుకు కేసీఆర్ అంగీకారం తెలిపారని చెప్పడం శుద్ధతప్పు. కృష్ణా జలాల్లో తెలంగాణకు సగం వాటా ఇవ్వాల్సిందే. 1080 టీఎంసీల్లో తెలంగాణకు 540 టీఎంసీలు రావాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# సీఎం సారూ.. అబద్ధాలు ఎందుకు?

- **మీరు రెచ్చగొట్టినా మేం రెచ్చిపోము**
- **మేం ఎప్పటికీ ప్రజల పక్షమే.. !**
- **మేం బయటకు వచ్చాక పోతిరెడ్డిపాడు మీద జీవో వచ్చింది**
- **పచ్చి అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి**
- **ప్రాజెక్టులు కేఆర్‌ఎంబీకి ఇచ్చేందుకు ఒప్పుకొని ఇప్పుడు డ్రామాలా?**
- **ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్**

**విశాలభారతి,హైదరాబాద్:**



సీఎం రేవంత్ రెడ్డి నోరు జారినా.. రెచ్చగొట్టినా.. మేం రెచ్చిపోం.. తెలంగాణ హక్కుల కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం. మేం అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. మేం ప్రజలపక్షమే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణాలకు పాల్పడ్డారు. సీఎం సన్నద్ధత కాకుండా మీడియా సమావేశం పెట్టారు. సన్నద్ధత కాకుండా వస్తే అడ్డంగా దొరికిపోతారు. మేం మంత్రులుగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు జీవో వచ్చిందని రేవంత్ అన్నారు. మేం రాజీనామా చేసి బయటకు వచ్చిన 3 నెలలకు జీవో వచ్చింది. తెలంగాణకు అన్యాయం చేస్తే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం. పోతిరెడ్డిపాడు కోసం వైఎస్ 2005, సెప్టెంబర్ 13న జీవో తెచ్చారు. 2005, డిసెంబర్ 19వ తేదీన వైఎస్ మరోసారి జీవో తెచ్చారు. మేం 2005, జులై 4న వైఎస్ సర్కార్ నుంచి బయటకు వచ్చాం. మేం పదవుల కోసం పెదవులు మూసుకోలేదు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్, ఆయన మంత్రులే. పోతిరెడ్డిపాడు జీవోకు వ్యతిరేకంగా అసెంబ్లీని స్తంభింపజేశాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించేది లేదని ప్రభుత్వం రంకెలేస్తుంది. కేఆర్‌ఎంబీలో ప్రాజెక్టులను అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఏపీ అధికారులు డ్యామ్‌పైకి వెళ్లాలంటే కేఆర్‌ఎంబీ అనుమతి కావాలి. ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేఆర్‌ఎంబీకి ఇచ్చేందుకు అధికారులు ఒప్పుకున్నారు. ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించారని పత్రికల్లో వార్తలొచ్చాయి. వార్తలు తప్పు అయితే ప్రభుత్వం ఎందుకు వివరణ ఇవ్వలేదు. ప్రాజెక్టులను అప్పగించడం నిజం కాకపోతే ఎందుకు స్పందించలేదు. రాష్ట్ర ప్రయోజనాలపై రేవంత్ రెడ్డికి సోయిలేదు. కేఆర్‌ఎంబీ సమావేశంలోనే ప్రాజెక్టులను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించారు కాబట్టే.. ఉద్యోగులు, వారికిచ్చే జీతాల ప్రస్తావన వచ్చింది. కేఆర్‌ఎంబీ ప్రాజెక్టులు అప్పగించి దాన్ని మాయ చేసేందుకు రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు. కీలకమైన కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతకు సంబంధించిన మినిట్స్‌ను చెక్ చేసుకోవాలన్న సోయి కూడా లేదా..? మినిట్స్ తప్పుగా రాశారని చెప్పడం తప్పును కప్పిపుచ్చుకునే చర్య. ఒక తప్పును కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ మళ్లీ తప్పులు చేస్తున్నారు. రేవంత్ సర్కార్ డ్రామాలు ప్రజలకు తెలిసిపోయాయి. అందుకే కేసీఆర్‌పై బురద జల్లేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు. ప్రాజెక్టులను అప్పగిస్తూ కేసీఆరే సంతకం చేశారని సీఎం చెప్పారు. అసలు కేఆర్‌ఎంబీ సమావేశానికి కేసీఆర్ హాజరుకాలేదు. ఇంతకంటే అబద్ధాల ముఖ్యమంత్రి ఉంటారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై కేసీఆర్ స్పందించలేదని సీఎం చెప్పారు. రాయలసీమ ఎత్తిపోతలపై స్టే తీసుకొచ్చిందే బీఆర్ఎస్ కదా..? కృష్ణాలో మన నీటి వాటా కోసం కేసీఆర్ పదేండ్లు పోరాడారు. సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. రేవంత్ అబద్ధాలను ప్రజలు గుర్తించాలి. నాడు పోతిరెడ్డిపాడు విషయంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నోరు మెదపలేదు. పదవుల కోసం పార్టీ మారిన చరిత్ర మీది. ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర మాది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర మీది. ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా పని చేయాలి. తెలంగాణకు అన్యాయం చేస్తుంటే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం. రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే బీఆర్ఎస్ ప్రాధాన్యత. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో కలిసి వస్తాం. అఖిలపక్షం ఏర్పాటు చేయండి.. ఢిల్లీకి వెళ్దామని సూచించారు. బేషజాలకు వెళ్లకుండా ప్రజలకు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



**సీఎంను కలిసిన కమిషనర్ హన్మంతరావు**

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం హనుమంత రావు సోమవారం బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం సెక్రటేరియట్‌లో సీఎం ఏ రేవంత్ రెడ్డిని, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శులు షానవాజ్ ఖాసీం, అజిత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిశారు. - విశాల భారతి, స్టేట్‌బ్యూరో

# మార్కెట్‌లోకి 'భారత్ రైస్'

- **ప్రారంభించిన కేంద్రమంత్రి**
- **ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్**
- **కిలో రూ.29కే అందజేత**
- **ఎన్‌ఏఎఫ్‌ఈడీ, ఎన్‌సీసీఎఫ్, కేంద్రీయ భండార్‌లో అందుబాటు**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఈ ఏడాది దేశంలో బియ్యం ధరలు భారీగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం 'భారత్ రైస్' పేరుతో రాయితీపై బియ్యం అమ్మకాలకు శ్రీకారం చుట్టింది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ సబ్సిడీ బియ్యం అమ్మకాలను ప్రారంభించారు. ఈ రాయితీ బియ్యాన్ని వినియోగదారులకు కిలో రూ.29కే అందజేయనున్నారు. ఇవాళ్టి నుంచి ఎన్‌ఏఎఫ్‌ఈడీ, ఎన్‌సీసీఎఫ్, కేంద్రీయ భండార్ సహా అన్ని ఈకామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు. ఈ ప్యాక్ చేసిన బియ్యం 5 కిలోలు, 10 కిలోల బ్యాగులలో లభ్యమవుతాయి. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి కేంద్రం తొలుత 'భారత్ బ్రాండ్' కింద తక్కువ ధరకు గోధుమ పిండి, పప్పులు, ఉల్లిపాయలు, టమోటాల విక్రయాలను ప్రారంభించింది. 'భారత్ ఆటా'ను 2023 నవంబరు 6న మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. కాగా, తొలి దశలో 5 లక్షల టన్నుల భారత్ బ్రాండ్ బియ్యాన్ని విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. గత ఏడాదితో పోలిస్తే బియ్యం రిటైల్ ధరలు 13.8 శాతం, హోల్‌సేల్ ధరలు 15.7 శాతం పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రజలకు సరసమైన ధరలకే బియ్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్రం భారత్ రైస్‌ను తీసుకువచ్చింది.

# కూతురు బ్రెయిన్‌డెడ్..

- దుఃఖాన్ని దిగమింగుతూ ప్రాణదానం
- కిడ్నీలు, కాలేయం, మూత్రపిండాలు, కళ్లు దానం
- కర్నూలుకు చెందిన పావని లత బ్రెయిన్ డెడ్
- పావనికి ఒక కూతురు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఓ వైపు అల్లుడిని కోల్పోయిన బాధ వారిని వెంటాడుతూనే ఉంది.. ఇప్పుడు కూతురు కూడా కోలుకోలేని స్థితికి వెళ్లిపోయింది.. అయితే దుఃఖాన్ని దిగమింగుతూ పలువురు జీవితాల్లో వెలుగు నింపారు. ఇంకా కొందరికి ప్రాణదానం చేశారు. ఆ దంపతులు.. కర్నూలుకు చెందిన పావని లత అనే మహిళ బ్రెయిన్ డెడ్ కావడంతో కిడ్నీలు, కాలేయం, మూత్రపిండాలు, కళ్లు.. ఇలా అవయవాలను దానం చేశారు. పావని లత భర్త కొన్ని నెలల క్రితమే చనిపోవడంతో.. కుటుంబ పోషణకు ఉద్యోగం కోసం హైదరాబాద్ వెళ్లింది. అప్పటికే మూర్ఛ వ్యాధి ఉన్న పావని లతకు మరోసారి ఫిట్స్ రావడంతో మెదడుకు రక్తప్రసరణ ఆగిపోయి కోమాలోకి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులకు సమాచారం రావడంతో.. హైదరాబాద్‌కు వెళ్లి పావని లతను కర్నూలు తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించారు. కానీ, బ్రెయిన్ డెడ్ అయిపోయిన పావనిలత.. ఎప్పటి కోలుకుంటుంది.. కోమా నుంచి ఎప్పుడు బయటపడుతుందో తెలియని పరిస్థితి.. అయితే, బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవదానం చేయాలని రెడ్ క్రాస్ చైర్మన్ డా.గోవిందరెడ్డి.. పావనిలత పేరెంట్స్‌ని ఒప్పించారు. ఇక, పావని లత భర్త కూడా కొన్ని నెలల క్రితమే కిడ్నీ ఫెయిల్ కావడం, ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయిద్దమన్నా కిడ్నీ దొరక్కపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. అలాంటి బాధ ఇంకొకరికి రాకూడదని కుటుంబసభ్యులు పావని లత అవయవాలుదానం చేశారు. పావని లత చనిపోతూ పలువురికి ప్రాణదానం చేసింది. ఊపిరితిత్తులు హైదరాబాద్‌లోని కిమ్స్ కు, కాలేయం విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి, కిడ్నీలు కర్నూలు జీజీహెచ్, కర్నూలు కిమ్స్‌కు, కళ్లు రెడ్ క్రాస్‌కు దానం చేశారు. పావని లత భర్త కిడ్నీ చెడిపోయి చనిపోవడం, ఆ బాధ ఎలా ఉంటుందో తెలిసిన కుటుంబ సభ్యులు.. కుమార్తె అవయవాలు దానం చేశారు. హైదరాబాద్, విజయవాడ నగరాలకు అవయవాలు సకాలంలో తరలించేందుకు వీలుగా గ్రీన్ చానల్ ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటికే తండ్రి, ఇప్పుడు తల్లి పావనిలతను కూడా కోల్పోయింది ఆరేళ్ల చిన్నారి జ్యోత్స్న.. ఆ బాలిక చదువుకు ప్రభుత్వం సాయమ చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అనాథ అయిన పావని లత కుమార్తె జ్యోత్స్నను చదివించే బాధ్యత నాదే రెడ్ క్రాస్ చైర్మన్ డా.కేజీ గోవిందరెడ్డి తెలిపారు.








# ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ - వైసీపీ కుట్రలు

- కాల్వ సుజాత
- ఎంపీ విజయసాయి రెడ్డిపై తెలంగాణలో కేసు
- తెలంగాణ ప్రభుత్వం 3 నెలల్లో కూలిపోతుందన్న విజయసాయి రెడ్డి
- టీపీసీసీ అధికార ప్రతినిధి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందంటూ రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ మండిపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ వైసీపీ కుట్రలు పన్నుతున్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత ఆరోపించారు. రాజ్యసభలో ఆన్ రికార్డ్ గా ఎంపీ చేసిన వ్యాఖ్యలపై చైర్మన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీ వ్యాఖ్యలపై సీబీఐతో విచారణ చేయించాలని కోరారు. ఎంపీ విజయసాయి రెడ్డిపై ఈమేరకు జూబ్లీ హిల్స్ పోలీసులకు సుజాత ఫిర్యాదు చేశారు. దీంతో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఏపీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ నిధులు సమకూర్చుతోందని కాల్వ సుజాత ఆరోపించారు. ఎంపీపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, వైసీపీ కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్నారు. అయితే, తెలంగాణలో రేవంత్ సర్కారు సుస్థిరంగా ఉందని, ప్రజా పాలన కొనసాగిస్తోందని చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరని ధీమా వ్యక్తం చేశారు.



# ఒక్క అబద్ధం ఆడని కారణంగా ప్రతిపక్షంలో కూర్చున్నా

- సీఎం జగన్
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై అసెంబ్లీలో సీఎం జగన్ ప్రసంగం
- చంద్రబాబు కేవలం వాగ్దానాలు మాత్రమే చేస్తారు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఒక్క అబద్ధం ఆడని కారణంగా ఐదేళ్లు ప్రతిపక్షంలో కూర్చున్నానని సీఎం జగన్ అన్నారు. చేయలేనివి చెప్పకూడదని, మాట ఇస్తే తప్పకూడదని అన్నారు. రెండో రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఆయన ప్రసంగించారు. విశ్వసనీయత ఎప్పటికైనా గెలుస్తుందని వ్యాఖ్యానించారు. "రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇద్దామని చాలామంది శ్రేయోభిలాషులు సలహా ఇచ్చారు. కానీ చేయలేనివి చెప్పకూడదు. మాట ఇస్తే తప్పకూడదని వాళ్లందరికీ నేను చెప్పాను. ఆ ఒక్క మాట నేను అబద్ధం చెప్పని కారణంగా.. ఆ ఒక్క రోజు అధర్మం చేయని కారణంగా ఒక్క శాతం ఓట్ల తేడాతో ఐదేళ్లు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది" అని జగన్ అన్నారు. చంద్రబాబు కేవలం వాగ్దానాలు మాత్రమే చేస్తారని, హామీలను అమలు చేసిన చరిత్ర చంద్రబాబుకి లేదని ఆరోపించారు. మనసు లేని నాయకుడు, మోసం చేసే నాయకుడు అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. అలవి కాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో దారుణంగా విఫలమైనందుకు 2019 ఎన్నికల్లో కేవలం 23 సీట్లు మాత్రమే చంద్రబాబుకు దక్కాయన్నారు. మాట మీద నిలబడ్డాం కాబట్టే ప్రజలు వైఎస్సార్‌సీపీకి 151 స్థానాలు కట్టబెట్టారని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత అన్ని ఎలక్షన్స్‌లో కూడా ప్రజలు గెలిపించి గుండెల్లో పెట్టుకున్నారని, విశ్వసనీయతకు అర్థం జగన్ అని అన్నారు. 99 శాతం హామీలను అమలు చేశామని పేర్కొన్నారు. వాగ్దానాలు అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, అమలు చేసిన చరిత్ర అంతకన్నా లేదని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. బాబు మేనిఫెస్టోను నమ్మడం అంటే బంగారు కడియం ఇస్తానన్న పులిని నమ్మడమే అవుతుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రూ.70 వేల కోట్ల అప్పుకే రాష్ట్రం శ్రీలంక అవుతుందని అంటున్న చంద్రబాబు రూ.1.26 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొస్తారని సీఎం జగన్ ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మంచిపై ప్రతి ఇంటా చర్చ జరగాలని అన్నారు. హామీల అమలు విషయంలో ప్రజలు శెభాష్ అని మెచ్చుకుంటున్నారని అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు కూటమికి, వైసీపీకి వచ్చిన ఓట్ల మధ్య ఒక్క శాతమే వ్యత్యాసం ఉందన్నారు. 46 శాతం ఓట్లు కూటమికి, వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చాయని ఆయన ప్రస్తావించారు.

# కానిస్టేబుల్ ను చంపేసిన ఎర్రచందనం స్మగ్లర్లు

- స్పందించిన నారా లోకేశ్
- కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్
- పోలీసులు ఆసుపత్రికి తరలిస్తుండగా కానిస్టేబుల్ గణేశ్ మృతి
- పోలీసులను వాహనంతో ఢీకొట్టిన స్మగ్లర్లు



**ఆంధ్రప్రదేశ్, విషలభారతి:** అన్నమయ్య జిల్లాలో ఎర్ర చందనం స్మగ్లర్లను అడ్డుకున్న టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేశ్ ఆ ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఎర్రచందనం స్మగ్లర్లు తమ వాహనంతో కానిస్టేబుల్ గణేశ్ ను ఢీకొట్టారు. ఆసుపత్రికి తరలిస్తుండగా కానిస్టేబుల్ గణేశ్ మృతి చెందాడు. ఈ ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ భగ్గుమన్నారు. అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై మెరుపుదాడులకు పాల్పడి, కానిస్టేబుల్ గణేశ్ ని చంపేయటం రాష్ట్రంలో వైసీపీ ఎర్ర చందనం మాఫియా దారుణాలకు పరాకాష్ఠ అని ధ్వజమెత్తారు. "జగన్ పాలన ఎర్రచందనం స్మగ్లర్ల పాలిట స్వర్ణయుగమైంది. పుంగనూరు వీరప్పన్ పెద్దిరెడ్డి, అంతర్జాతీయ స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి ప్లానింగ్ తో వైసీపీ ఎర్ర చందనం మాఫియా అవతారం ఎత్తింది. ఎర్ర చందనం స్మగ్లర్లను పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన జగన్ ఎర్ర చందనం స్మగ్లింగ్ కి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశాడు. అడ్డొచ్చిన పోలీసుల్ని వైసీపీ ఎర్ర చందనం మాఫియా చంపేస్తోంది. టాస్క్ ఫోర్స్ పోలీసు వాహనాలనే ఢీకొట్టి కానిస్టేబుల్‌ని చంపేశారంటే. సర్కారీ పెద్దల అండదండలతో ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విధినిర్వహణలో పాలకుల మాఫియాకి బలైన కానిస్టేబుల్ గణేశ్ కి నివాళులు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గణేశ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. గణేశ్ ని అత్యంత కిరాతకంగా చంపేసిన ఎర్ర చందనం మాఫియాను కఠినంగా శిక్షించాలి" అంటూ నారా లోకేశ్ డిమాండ్ చేశారు




# చిరంజీవి, పవన్.. రాష్ట్రానికి అన్యాయం చేశారు

- మంత్రి చెల్లుబోయిన విమర్శలు
- చంద్రబాబు కోసం పవన్ పార్టీ పెట్టారనే విషయం బయటపడింది
- జగన్ ను ఓడిస్తానని పవన్ ప్రగల్భాలు పలుకుతున్నారు

ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: మెగాస్టార్ చిరంజీవి, జనసేనాని పవన్ కల్యాణ్ లపై ఏపీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ పెట్టిన చిరంజీవి ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరి రాష్ట్రానికి అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబు పంచన చేరారని దుయ్యబట్టారు. చిరంజీవి చేసిన అన్యాయాన్ని సరిదిద్దుకునేందుకే జనసేన పార్టీని పవన్ పెట్టారని తాము భావించామని.. అయితే చంద్రబాబు కోసం ఆయన పార్టీ పెట్టారనే విషయం బయటపడిందని చెప్పారు. ఎన్టీఆర్ కుటుంబానికి అన్యాయం చేసిన చంద్రబాబుతో పవన్ అంటకాగుతున్నారని విమర్శించారు. పవన్ ఒక నిస్సహాయ రాజకీయ నాయకుడని... ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉన్న జగన్ ను ఓడిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నారా లోకేశ్ అవినీతిపరుడని గతంలో విమర్శించిన పవన్... ఇప్పుడు వారితోనే కలవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని అందించడంలో జగన్ చరిత్ర సృష్టించారని... పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఎంత మంది కలిసొచ్చినా జగన్ ను ఓడించడం సాధ్యం కాదని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



# చేనేత చీరలో అమ్మ మరింత అందంగా ఉంది కదూ..!

- నారా లోకేశ్ ట్వీట్
- మంగళగిరి నియోజకవర్గంలో నిజం గెలవాలి యాత్ర
- నారా భువనేశ్వరికి ఘనస్వాగతం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నారా భువనేశ్వరి నేడు మంగళవారం మంగళగిరి నియోజకవర్గంలో 'నిజం గెలవాలి' పర్యటనలో పాల్గొనేందుకు విచ్చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టు వద్ద ఆమెకు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి ఘనస్వాగతం లభించింది. నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్రను దుగ్గిరాల గ్రామం నుంచి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఆసక్తికరంగా స్పందించారు. తల్లి భువనేశ్వరి తన మంగళగిరి నియోజకవర్గంలో పర్యటిస్తుండడం పట్ల లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి చేనేత చీరలో అమ్మ మరింత అందంగా ఉంది కదూ అంటూ ట్వీట్ చేశారు. ఒక్కో పోగు జత చేసి అద్భుతాన్ని సృష్టించే మంగళగిరి చేనేత కళాకారులకు హ్యాట్సాఫ్ అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఈ రోజుకి కుక్కే గెలిచింది

- కాకాణిపై సోమిరెడ్డి విమర్శలు
- కోర్టు ఫైళ్ల చోరీ కేసులో మంత్రి కాకాణికి సీబీఐ క్లీన్ చిట్
- ఒరిజినల్ కేసులో మాత్రం కాకాణి తప్పించుకోలేడు



**ఆంధ్రప్రదేశ్,విశాలభారతి:** కోర్టులో ఫైళ్ల చోరీతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధం లేదని సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వడం తెలిసిందే. నాడు కుక్క మొరగటం వల్లే దొంగలు భయపడి కోర్టు రూమ్ లో దాక్కునేందుకు వెళ్లారని, వారు అక్కడి బీరువా తెరిచి ఫైళ్లు చోరీ చేశారని 2022 ఏప్రిల్ 17న అప్పటి నెల్లూరు జిల్లా ఎస్పీ విజయరావు చెప్పగా, ఆయన వాదననే బలపరుస్తూ సీబీఐ తన చార్జిషీట్ లో అదే అంశాన్ని పొందుపరిచింది. అయితే.. మంత్రి కాకాణిపై తీవ్రస్థాయిలో న్యాయ పోరాటం చేస్తున్న టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దీనిపై మండిపడ్డారు. కాకాణికి సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ రోజుకి కుక్కే గెలిచింది... కానీ, నేను పెట్టిన కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా శిక్ష నుంచి తప్పించుకోలేడని సోమిరెడ్డి స్పష్టం చేశారు. "కాకాణీ... నేను పెట్టిన ఒరిజినల్ కేసులో అంతిమంగా నీకు జైలు తప్పదు. నీ బ్యాంకు అకౌంట్లు, నీ తప్పుడు బ్యాంకు అకౌంట్లు, నీ కుటుంబం బ్యాంకు అకౌంట్లు, నీ వీసాలు, నీ తప్పుడు వీసాలు... హాంకాంగ్, సింగపూర్, మలేసియా, మరో దేశంలో నువ్వు బరి తెగించిపోయావు... ఇదీ నేను పెట్టిన ఒరిజినల్ కేసు. ఎక్కడికి పోతావు నువ్వు? భగవంతుడు కూడా నిన్ను కాపాడలేడు. ఏ కోర్టూ నీకు బెయిల్ ఇవ్వకపోతే చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లి కండిషనల్ బెయిల్ తెచ్చుకున్నావు. రోజూ హెడ్ కానిస్టేబుల్ వద్దకు వెళ్లి సంతకాలు పెట్టే స్థాయి నీది. ఇవాళ్టికి కుక్కే గెలవొచ్చు. ఎస్పీ విజయరావు కూడా అదే చెప్పాడు. కుక్క తాను అనుకున్నదే చేయించింది... ఆ ఇద్దరు దొంగలు కుక్క చెప్పిన ఫైలే తీసుకువచ్చారు. కోర్టులోని కొన్ని వేల ఫైళ్లలో కాకాణి ఫైల్ ను దొంగతనం చేసేంత వరకు కుక్క ఒప్పుకోలేదట. అందులోని డేటా కూడా డిలీట్ చేయమని కుక్క ఏమైనా సూచనలు చేసిందో మాకు తెలియదు. రోడ్లపై దొంగతనాలు చేసుకునేవారికి కూడా ట్యాబ్ లో, ఫోన్ లో డేటా డిలీట్ చేయాలని కుక్కే ఆదేశాలు ఇచ్చిందేమో! నువ్వు కుక్కను నమ్ముకున్నావేమో కానీ, నేనైతే నన్ను నేను నమ్ముకున్నాను... నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఏడేళ్లకు పైగా జైలు శిక్ష నువ్వు అనుభవించక తప్పదు... కాకాణీ... గుర్తుపెట్టుకో! చంద్రబాబునాయుడిపై నోరు పారేసుకోవద్దు. నువ్వు చేసిన కుంభకోణాలు చాలా ఉన్నాయి, అవి తర్వాత మాట్లాడదాం. కోర్టు ఫైళ్ల కేసులో నువ్వు సంకలు ఎగరేసుకుని, ఔట్లు కాల్చుకుని, మమ్మల్నందరినీ తిడితే నీకు క్లీన్ చిట్ వచ్చినట్టు కాదు. నువ్వు దొంగవి, నువ్వు ముద్దాయివి" అంటూ సోమిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



# ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే.. జగన్ మైండ్ బ్లాక్ అవ్వాలి

- రా కదలిరాలో చంద్రబాబు
- జగన్ ను నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకే
- వాలంటీర్లు మేము వ్యతిరేకం కాదు

ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బటన్ నొక్కితే సీఎం జగన్ మైండ్ బ్లాక్ అవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రా.. కదలిరా.. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. జగన్‌ను నమ్ముకుంటే జైలుకు పోతారన్నారు. వాలంటీర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఉద్యోగాలు తీసేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కావాలనే అభద్రతా భావం సృష్టిస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తే తను వ్యతిరేకం కాదని చంద్రబాబు అన్నారు. కానీ, వైసీపీకి సేవ చేస్తే మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. వాలంటీర్లకు రాజకీయాలొద్దు. మంచి పనులు చేసేవారికి మేం కూడా సహకరిస్తామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో పెరిగిన సంపద పేదలకు చేరాలనేది నా సంకల్పమన్నారు. తెలుగు జాతి ప్రపంచంలో నంబర్ వన్‌గా ఉండాలని ఆకాంక్షించారు. జగన్ అరాచకాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. జనం రాతియుగం వైపు వెళ్లకుండా స్వర్ణయుగం వైపు వెళ్లాలన్నారు. ఓడిపోతామని తెలిసి జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారన్నారు. వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. ఏపీకి భవిష్యత్తులో కోతలు లేని విద్యుత్ అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. జగన్ బ్రాండ్ పేరుతో నాసిరకం మద్యం విక్రయిస్తున్నారన్నారు. దీంతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయన్నారు. జగన్‌కు మాత్రం ఇంకా ధనదాహం తీరలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మద్యం ధరలు పెరగకుండా నాణ్యమైన మద్యం ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంలోనే ఏపీ 24 శాతం నిరుద్యోగంతో అగ్రస్థానంలో ఉందన్నారు.

# సొంత అన్ననే షర్మిల తిడుతున్నారు

- వైసీపీ ఎమ్మెల్యే పేర్నినాని
- జనసేన కార్యకర్తల స్థైర్యాన్ని పవన్ దెబ్బతీస్తున్నారు
- మనోహర్ కాళ్లు పట్టుకుని బాలశౌరి జనసేనలో దూరాడు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలను టార్గెట్ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శత్రువులతో చేతులు కలిపిన షర్మిల... బజారుకెక్కి సొంత అన్ననే తిడుతున్నారని మండిపడ్డారు. జగన్ ను ఏమైనా అంటే అనుచరులు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. ఎదుటి వారికి నీతులు చెప్పే ముందు మీ గతాన్ని గుర్తు చేసుకోండని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుటుంబ బంధాల గురించి మాట్లాడే అర్హత జనసేనాని పవన్ కల్యాణ్ కు లేదని పేర్ని నాని అన్నారు. తల్లిని తిట్టిన వారి పల్లకీ మోస్తున్న చరిత్ర పవన్ దని విమర్శించారు. జరగబోయే కురుక్షేత్రంలో పవన్ ది శల్యుడి పాత్ర అని ఎద్దేవా చేశారు. పవన్ ను సీఎంగా చూడాలని జనసైనికులు కోరుకుంటుంటే.. ఆయన మాత్రం కార్యకర్తల స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. కాపు కులాన్ని పణంగా పెట్టి చంద్రబాబు పల్లకీ మోయవద్దని పవన్ కు హరిరామజోగయ్య చాలా హుందాగా చెప్పారని తెలిపారు. జగన్ ఫొటో పెట్టుకుని బాలశౌరి ఎంపీగా గెలిచారని... ఇప్పుడు సిగ్గులేకుండా జగన్ పైనే విమర్శలు చేస్తున్నారని పేర్ని నాని మండిపడ్డారు. జంపింగ్ జపాంగ్ బాలశౌరిని పవన్ ఒక వీరుడిలా చూస్తున్నారని అన్నారు. నాదెండ్ల మనోహర్ కాళ్లు పట్టుకుని బాలశౌరి జనసేనలోకి దూరారని చెప్పారు. బాలశౌరిని చంద్రబాబు రిజెక్ట్ చేశారని తెలిపారు. అధికారం, అర్హతను కల్పించిన జగన్ గురించి మాట్లాడే అర్హత బాలశౌరికి లేదని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు మతి భ్రమించి మాట్లాడుతున్నారని... తనను సర్వర్ అని అంటున్నారని పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెత్తందారుడైన చంద్రబాబుకి సర్వర్లు అంటే అంత చిన్న చూపా? అని మండిపడ్డారు. దుష్ట శక్తులన్నీ ఏకమై కౌరవుల్లా వచ్చినా... జగన్ లాంటి అర్జునుడిని ఏమీ చేయలేరని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

**ఎల్బీనగర్ విశాలభారతి:** ఎల్. బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ కూడలిలో సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో BRS నాయకులు ప్రజల సొమ్మును పందికొక్కుల్లా అక్రమంగా తిని,కండ కావరంతో కల్వకుంట్ల కుటుంబంకు బానిసలాగా బాల్క సుమన్రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తెలంగాణ సమాజం సిగ్గుపడుతుందన్నారు. వెంటనే బాల్క సుమన్ తన మాటలను వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు అసత్య ఆరోపణలు చేస్తే. తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు. అనంతరం ఎల్. బి నగర్ పోలీస్ స్టేషన్ లో బాల్క సుమన్ పై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కళ్లెం నరసింహారెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ శాలిని, శైలజ రెడ్డి,మంజుల రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, పుల్లయ్య, , జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రకాష్,రాజేశ్వరి, రజనీరావు, భాను,రాణి,రత్నకుమారి,భాగ్యలక్ష్మ, గాంధీ నాయక్, చందు నాయక్,ప్రకాష్ నాయక్, అక్రమ్, యూసఫ్, యరమల రాంరెడ్డి, వజీర్ నవీన్, ఘంట శ్రవణ్,కర్ణాకర్, రాము, పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్ లోని మై హోం మంగళ రోడ్ లో వీధి వ్యాపారులు నిర్వహించే కూరగాయల మార్కెట్ లో ప్రకృతిని సంరక్షించుకోవాలనే సదుద్దేశంతో జ్యూట్ బ్యాగ్ లను బిజెపి నాయకులు ఎల్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు,బిజెపి శ్రేణులతో కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ ,ప్లాస్టిక్ బ్యాగ్ లను వాడటం తగ్గించి జ్యూట్ బ్యాగ్ లు,కాటన్ బ్యాగ్ లను వాడాలని సూచించారు, దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రమేష్,శ్రీశైలం,వరప్రసాద్, శ్రీధర్,శ్రీను,రవి గౌడ్,రాజు,రవి నాయక్ , నరసింహ,బాబు,కుమార్ యాదవ్,అరుణ్ , రాజేష్ , సాగర్,శ్రీకాంత్ బీజేపీ కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా దొంగరి రాంబాబు



**సికింద్రాబాద్, విశాలభారతి:** నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుతన్ ఇన్స్పెక్టర్ దొంగరి రాంబాబు బాధ్యతలు చేపట్టారు. 2004 బ్యాచ్ కి చెందిన రాంబాబు మహబూబ్ నగర్ లో ఎస్ఐ గా, డబీర్ పురా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ గా, పనిచేశారు. సిఐడి లో ఐదు సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటానని, రాంగ్ సైడ్ లో వెళ్లిన, మైనర్స్ కు వాహనాలు ఇచ్చిన, ఫుట్ పాత్ లు ఆక్రమించి ట్రాఫిక్ ,మరియు పాదచారులు ఇబ్బందులు గురి చేసిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంకన్ డ్రైవ్ నిత్యం చేస్తామని,ఉన్నత అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. అందరు సహకరిస్తే ట్రాఫిక్ జామ్ లేకుండా మా కృషి ఉంటుందన్నారు.



# అభివృద్ధిలో ఆదర్శంగా పటాన్ చెరు డివిజన్

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **రూ.కోటి 60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శిశు మందిర్ రోడ్డు, బండ్లగూడ కాలనీలలో కోటి 60 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్మశాన వాటికలో కార్పొరేటర్ మెట్టు కుమార్ సౌజన్యంతో నిర్మించ తలపెట్టిన దహన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతులు కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, గోపాల్, ధనరాజ్ గౌడ్, చంద్రశేఖర్, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** భారతి నగర్ డివిజన్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ, మాధవ నగర్ కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన మంజీరా మంచినీటి సరఫరా పైపులైన్లను స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో దేశంలోని మొట్టమొదటిసారిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్‌కు దేహశుద్ధి తప్పదు

**సికింద్రాబాద్, విశాలభారతి:** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనతార్నాక చౌరస్తాలో మంగళవారం బిఆర్ ఎస్ నేత బి.సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నేతలు దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ నేతలు యూత్ కాంగ్రెస్ నేత కిషోర్ యాదవ్, శివకుమార్ లు మాట్లాడుతూ సుమన్ కు దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. అధికారం లేదని పిచ్చి నెత్తికి ఎక్కిందని తక్షణమే ఎర్రగడ్డ పిచ్చి ఆస్పత్రిలో చికిత్స చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి దీప దాస్ మున్షీ మాజీ ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు తో కలిసి చలో సిద్దిపేట్ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,నేతృత్వంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి భారి సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలివెళ్ళారు.



# ప్రభుత్వ స్థలాలలో జోరుగా అక్రమ నిర్మాణాలు

**తహాశీల్దారుకి అఖిలపక్ష నాయకుల పిర్యాదు.**

**మేడిపల్లి,విశాలభారతి :**
మేడిపల్లి మండల పరిధిలోని సర్వే నెంబరు 103 లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల నాయకులు తహసీల్దారు హసీనాకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సర్వే నెంబరు 103 లో గతంలోనే మూడు ఎకరాల స్థలాన్ని రజక ఆత్మగౌరవ భవనానికై సర్కారు స్థలం కేటాయించిందని అయితే సదరు స్థలంలో కొందరు కబ్జా దారులు తప్పుడు పట్టాలు సృష్టించి ప్లాట్లు అమ్ముకున్నారని అన్నారు. కొట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవాడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ స్థలాలను కాపాడి పేదలకు అవసరమైన డబుల్ ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు స్వీకరించిన తహసీల్దారు హసీనా కబ్జాలపై విచారణ జరిపి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు సుక్క జయేందర్,జైపాల్ రెడ్డి,దేవి సింగ్,బొట్టుమంచి సునీల్,గణేష్ తదితరులు ఉన్నారు.



# అహంకారాన్ని సహించలేదు.

**ఓయూలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం**

**సికింద్రాబాద్, విశాలభారతి:** బిఆర్ఎస్ అహంకర పూరిత మాటలు మాట్లాడితే సహించేది లేదని ఓయూ జేఏసీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర నేత కోట శ్రీనివాస్ హెచ్చరించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదు అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయారు అదే అహంకారంతో మళ్ళీ మాట్లాడుతున్నారు. అహంకారాన్ని సహించలేకనే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డీ పై కేటీఆర్, హరీష్ రావు వారి బానిస కుక్క అయిన బాల్క సుమన్ తో నిన్న ఒక సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న పై చేయించిన అనుచిత వ్యాఖ్యలను ఓయూ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. బాల్క సుమన్ నువ్వు నీ దొర మెప్పు కోసము నోటికి ఎంత వస్తే అంత మాట్లాడితే ఎవరు చూస్తూ ఊరుకోరు. అరేయ్ డ్రామా రావు నువ్వు నీ బానిస కుక్కలతో మొరిగిస్తే చూస్తూ ఊరుకోవడానికి ఇక్కడ ఎవరు సిద్ధంగా లేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పెంచాల సతీష్ మండ్ల రవి వలిగొండ నర్సింహా నాంపల్లి రమణ చందు అక్బర్ సుధాకర్ మహేష్ వంగాల వెంకన్న ఏసుబాబు శేఖర్ పాల్గొన్నారు.




# మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్ సస్పెండ్

- **ఫిర్యాదుకు వచ్చిన మహిళతో దురుసు ప్రవర్తన**
- **పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ**

**విశాలభారతి,హైదరాబాద్:**
మహిళతో దురుసుగా ప్రవర్తించిన తీరుపై మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్పై వేటు పడింది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సీఐ ప్రేమ్ కుమార్ను సస్పెండ్ చేశారు. మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన తనతో సీఐ ప్రేమ్ కుమార్ దురుసుగా ప్రవర్తించినట్లు ఆ మహిళ సైబరాబాద్ పోలీస్ కమిషనర్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై అంతర్గత విచారణ జరిపించిన సీపీ సీఐ ప్రేమ్ కుమార్ను సస్పెండ్ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు జారీచేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోలీసు శాఖలో బదిలీల వేటు పడింది. వివిధ విషయాల్లో జోక్యం చేసుకున్న పోలీసులపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. పోలీసు శాఖలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులపై గట్టి నిఘా పెట్టింది. ఆయా పోలీస్ స్టేషన్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపై కూడా సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ వేటు వేస్తున్నారు.



# బాల్క సుమన్ పై ఓయూ పోలీస్ స్టేషన్ పిర్యాదు

**సికింద్రాబాద్, విశాలభారతి:** బాల్క సుమన్ పై ఓయూ పిఎస్ లో టీపీసీసి అధికార ప్రతినిధిఓయూ విద్యార్థి నేత చనగాని దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేశారు. చనగాని దయాకర్ మాట్లాడుతూ 24 గంటల్లో బాల్క సుమన్ ను అరెస్ట్ చేయాలని, కాంగ్రెస్ పార్టీ కి. ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలని, బాల్క సుమన్ గతంలో అమ్మాయిల వేధింపుల కేసులు తిరగతోడాలని ముఖ్యమంత్రిని కోరుత అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ విమర్శిస్తే బి ఆర్ ఎస్ పార్టీ కార్యక్రమాలను ఓయూ లో నిషేదిస్తాం అంటూ హెచ్చరించారు. ఓయూలో ఎంగిలి బీడిలు తాగి బతికినోడు, కేసీఆర్ ఎంగిలి మెతుకులు తిని విద్యార్థుల రక్తంతో ప్రజాప్రతినిధి అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలోఓయూ విద్యార్థి నేతలు మెడ శ్రీనివాస్,సుమన్ గౌడ్, ఓయూ విద్యార్థి నేత, మోతీలాల్ నాయక్ పాల్గొన్నారు.




# డబ్ల్యూజేఐ రాష్ట్ర కమిటీ ఎన్నిక

- **ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, అధ్యక్షుడిగా రాణా ప్రతాప్**
- **జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని వెల్లడి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రావికంటి శ్రీనివాస్, అధ్యక్షుడిగా రాణా ప్రతాప్ నియామకమయ్యారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి సమావేశాల్లో రాష్ట్ర కమిటీలను నియమించింది. అఖిల భారతీయ జనరల్ సెక్రెటరీ నరేంద్ర బండారి, అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక సంఘం డబ్ల్యూజేఐ అన్నారు. జాతీయస్థాయిలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) కు అనుబంధంగా ఏర్పాటైన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర కమిటీని పూర్తిగా ప్రకటించే బాధ్యతను శ్రీనివాస్ కు అప్పగిస్తూ సమావేశంలో తీర్మానం చేసింది.ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని సంఘం జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ కొత్త కమిటీ ప్రకటన రిలీజ్‌చేశారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా వరిష్ఠ పాత్రికేయులు వల్లీశ్వర్, సలహాదారుగా ఎస్.బి.రవింద్ర రాజు వర్మ , డాక్టర్ పి మురళీమనోహర్, నందనం కృపాకర్ , ఉపాధ్యక్షులుగాఆవునూరి సాయికృష్ణ, సతీశ్ కుమార్, బీరప్ప, దేవిక, ఎన్.అనిల్ రావు, , వీఎం ప్రసాద్ లను,
కార్యదర్శులుగా. చింతల క్రాంతి ముదిరాజ్, నారాయణ్ (జర్నలిస్ట్ సిద్ధు), ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.చంద్రన్న, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శివాజీ, ట్రెజరర్‌గా హనుమాన్ , కార్యాలయ కార్యదర్శిగా ప్రసాద్, లీగల్ సెల్ బాధ్యుడిగా ఎన్.రామచంద్రరావు, ఎడ్ల రవి, టెక్నికల్ సెల్ సభ్యులుగా శ్రకాంత్, నియమించినట్లు డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడతామని , వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ప్రకటించారు.ఈ కమిటీ నియామకానికి సహకరించి పెద్దలకి జాతీయ కమిటీకి రావికంటి శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# అనుమతులు రద్దు చేయాలి

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కదవెండి మాదాపురం ధర్మపురం రెవెన్యూ పరిధి పది గ్రామాలకు అనుసంధానంగా ఉండే గుట్ట చరిత్ర జరిగింది. ఈ గుట్ట తోటి చెట్లు ప్రకృతి సిద్ధంగా పెరగడంతో ప్రాణవాయువు ఇచ్చి సంజీవనిలా దుహదపడుతుంది ఈ గుట్టల ప్రభావంతోనే ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తూ ఉంటాయి వ్యవసాయ రంగంలో దినదినం సాగు సర్వే నెంబర్ 37. 10ఎకరాల విస్తీర్ణం పెరగడంతో తాత్కాల్ల ప్రయోజనాల కోసం రైతులు ఉన్న చెట్లను నరికి వేస్తున్నారు ఇలాంటి తరుణంలో ప్రకృతి సిద్ధమైన ఈ గుట్టలే జీవన ఆధారంగా కీలకంగా మారాయి ఇలాంటి నేపథ్యంలో ప్రకృతి గుట్టలను విధ్వంసం చేసే క్వారీ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయించాలి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినా క్రమంలో ఇక్కడి మంత్రి దయాకర్ రావు తనకు సంబంధం లేనట్టు పగలు చేసిన ప్రకటన ప్రజలు గమనించారన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గిరిజన సామాజిక వర్గాలు ఐక్య సంఘటనతో దేవుని గుట్ట పరిరక్షణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి క్వారీ పొందు తక్షణమే రద్దు చేసేందుకు ఉద్యమ కార్యాచరణ తీవ్రం చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్, మండల నాయకుడు గడ్డం యాదగిరి, డి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక శ్రీశైలం, ఎమ్మార్పీఎస్ పడమటింటి నరసింహులు , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సాజన్ నాయక్ దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ మాసంపల్లి మహేందర్. రెడ్డి రాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందం సిండికేట్ వ్యాపారం

- విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- ఏజెన్సీలో మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం




**వాజేడు, విశాలభారతి:** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏటూర్ నాగారం సబ్ డివిజన్ పరిధిలోని వెంకటాపురం వాజేడు మండలాలలో చీకటి ఒప్పందంతో మద్యం సిండికేట్ వ్యాపారం కొనసాగుతుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వాజేడు వెంకటాపురం పరిధిలోని వివిధ మండలాలలో బెల్ట్ షాపుల నిర్వహణ విచ్చలవిడిగా కొనసాగిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారు. మద్యం అధిక ధరలను అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది. వాజేడు వెంకటాపురం తదితర మండలాలలోని లైసెన్స్ మద్యం షాపులు సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు వారికి ఇష్టం వచ్చిన సమయంలో మద్యం దుకాణాలను ఓపెన్ చేసి బెల్ట్ షాపులకు అధిక రేట్లకు మద్యం సరఫరా చేస్తూ ఆ తర్వాత లైసెన్స్ మధ్య దుకాణాలను మూసివేసి వెళుతున్నారు దీనితో ఎంఆర్పి ధరలకు అమ్మాల్సిన మద్యం మందుబాబులకు అందని ద్రాక్షల మారింది అధిక రేట్లకు బెల్ట్ షాపుల్లో మద్యాన్ని కొనుగోలు చేసి మద్యం ప్రియులు జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయించాల్సిన మద్యం వ్యాపారులు ఎక్సైజ్ అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని ఎమ్మార్పీ దారులకు ఎమ్మార్పీ ధరలకు కళ్లెం వేస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం మద్యాన్ని బెల్టు షాపులకు సరఫరా చేస్తూ అధిక లాభాలను అందిస్తున్నారు. లైసెన్స్ మద్యం దుకాణదారులు ఒక్క కోటర్ బాటిల్ కు 20 రూపాయలు అదనంగా తీసుకోగా బెల్ట్ షాప్ నిర్వాహకులు మరో 20 రూపాయలు అదనంగా వసూలు చేయడంతో మద్యం ప్రియులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. అధిక రేట్లతో మద్యాన్ని కొనుగోలు చేయలేక ఏజెన్సీ ప్రాంతంలోని మందుబాబులు నాటు సారాకు అలవాటు పడుతున్నారు. దీనితో నాటు సారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి అధిక రేట్లు పెట్టి మద్యాన్ని కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో నాటు సారాకు అలవాటు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు వాపోతున్నారు.



# మత రాజకీయాలను వ్యతిరేకించండి

- ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు
- 16 న అఖిల భారత కార్మిక జయప్రదం చేయండి

**నూతనకల్, విశాలభారతి:** ఐఎఫ్టియు అధ్వర్యంలో పారిశ్రామిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని నూతనకల్ మండల కేంద్రం లో ప్రచారం చేసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కార్పొరేట్ , మతోన్మాద విధానాల వలన కార్మిక వర్గం, రైతాంగం పెద్ద ఎత్తున నష్ట పోతున్నారని వాపోయారు. మతం పేరుతో ఓట్లు దండుకొని మళ్ళీ మూడో దఫా అధికారంలోకి రావడానికి కుట్ర పన్నుతోందని దీనిని వ్యతిరేకించాలని అన్నారు. పూర్తిగా నిర్మాణం కానీ అయోధ్య రామ మందిరంలో విగ్రహ పుణ ప్రతిష్ట పేరుతో ప్రజలను గందర గోళం కు గురి చేస్తున్నారని విమర్శించారు .నాలుగు లేబర్ కోడ్ లను,రోడ్ ట్రాన్స్పోర్ట్ బిల్లును రద్దు చేయాలని,కనీస వేతనం 26 వెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం,ప్రజలందరినీ చైతన్యం చేయడం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్తంగా ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మురగుండ్ల మధు,సంజీవ,రవి,వెంకన్న,సైదులు,ధరగయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# వర్క్ షాప్ ను జయప్రదం చెయ్యండి

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 8న జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా వర్క్ షాప్ జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారంనూతనకల్ మండల పరిధిలోనిశిల్పకుంట్ల గ్రామంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి హామీకి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఉపాధి హామీ జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చెయ్యాలనేఆలోచనను విరమించుకోవాలన్నారు.రెండు పూటలాఉపాధి హామీ పని ప్రదేశంలోఫోటోలు అప్లోడ్ చేయాలనినిర్ణయం కరెక్టు కాదన్నారు.మార్చి నుండిఆగస్టు వరకు ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ వర్తింప చేయాలన్నారు. ఉపాధి కూలీలను ఆదుకునేందుకుప్రభుత్వం 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సవరించిన వ్యవసాయ కార్మికుల వేతనాలను అమలుచేసి గ్రామ సభలు నిర్వహించి పెరిగిన కూలి రేట్లను గ్రామాలలో ప్రచారం చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండినవ్యవసాయ కార్మికులకు 7000 రూపాయలు పింఛన్ ఇవ్వాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, పారా, గడ్డపార వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపులుసు సత్యం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం, అల్లిపురం శ్రీనివాస్ రెడ్డి,ముండ్ల సంజీవతదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురౌతున్న ప్రభుత్వ పాఠశాల

- పాఠశాల మైదానంలో వేస్తున్న చెత్తాచెదారం
- స్కూల్ స్థలాన్ని కబ్జా దారుల నుండి కాపాడండి.
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.



**బయ్యారం, విశాల భారతి:** మండల పరిధిలోని పత్యాతండ గ్రామ పంచాయతీలోని ప్రాథమిక విద్యాలయంలో అదే గ్రామ పంచాయతీకి చెందిన రేణ్యా నాయక్ గత కొంతకాలంగా పాఠశాల ఆవరణలోని గల మైదానంలో చెత్తాచెదారం వేస్తూ పాఠశాలలో పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాడని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆటంకంగా మారిందని విద్యార్థులు ఆటలాడుకునే స్థలంలో ఇలా పెంట, మురికి చెత్త చెదారం వేయడం వల్ల విద్యార్థుల ఆరోగ్య క్షీణించి వారి భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెత్తని ఇలా ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించిన ఉపాధ్యాయుల పైనే కొంతమంది గ్రామస్తుల ప్రోత్సాలంతో తిరుగుబాటు చేస్తు నా స్థలము నా ఇష్టం అడగడానికి మీరు ఎవరు అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గ్రామ కార్యదర్శికి అనేకసార్లు ఫిర్యాదు చేయగా గ్రామ కార్యదర్శి కూడా ప్రత్యేక చొరవ పాఠశాల కేటాయించబడిన స్థలాన్ని పాఠశాలకే ఉంచాలని గ్రామ పెద్దల సమక్షంలో అనేకసార్లు పంచాయితీ పెట్టించి మాట్లాడించిన సదరు తండావాసి అయిన రేణ్యా నాయక్ ఏమాత్రం స్పందించకపోగా అదే పనిగా చెత్తాచెదారం వేస్తున్నాడని విద్యార్థి విద్యార్థులను బాత్రూములు వాడకుండా చేస్తున్నాడని తెలియజేశారు. ఉన్నతాధికారులను కూడా సంప్రదించి పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఇకనైనా గ్రామ పెద్దలు మరియు ఉన్నతాధికారులు ఈ సమస్య పై వెంటనే స్పందించి పాఠశాలకు కేటాయించబడిన పాఠశాల మైదానంలో చెత్తాచెదారం వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు.

# సీఎంకి బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలి

- రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సుమన్ అహంకారానికి నిదర్శనం
- కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్



**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం గోపీనాథ్ మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నిండా మూడు నెలలు కాకముందే మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ అసభ్యకరంగా ముఖ్యమంత్రిపై మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేనియెడల తెలంగాణ ప్రజలు బాల్క సుమన్ కు చెబుతారన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక, ప్రజల తీర్పును గౌరవించకుండా అప్రయాస్వామికంగా ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను పదేపదే బిఆర్ఎస్ నాయకులు చేడాన్ని యావత్తు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ప్రాణన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మరోసారి గుర్తించబడతారని అన్నారు.



# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**నూతనకల్, విశాలభారతి:** తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు కోరుతూ నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నూతనకల్ పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూమంచిర్యాల నియోజకవర్గ మీటింగ్ లో బాల్క సుమన్ తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని చెప్పు తో కొడుతా అని అసభ్య పదజాలం తో దూషించి తెలంగాణ రాష్ట్రం లో ని మెజార్టీ ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలోని శాంతిభద్రతలను విచ్చిన్నం చేసే విధంగా వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శ కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి గూగులోత్ కృష్ణ నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ తదితర నాయకులు పాల్గొన్నారు.



# టాలెంట్ టెస్ట్ ని విజయవంతం చేయండి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

**కురవి, విశాలభారతి:** పదవ తరగతి విద్యార్థుల భయందోళనలు పోగోట్టాడానికి ,వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీలలో నిర్వహించే 10 వ తరగతి టాలెంట్ టెస్ట్ ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కురవి మండలం లోని నేరడ మోడల్ స్కూల్, నేరడ, కురవి, మొద్దులగూడేం, సిరోల్, కాంపెల్లి హై స్కూల్లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ టాలెంట్ టెస్ట్ పదవ తరగతి వారికి ఉపయోగంగా ఉంటుంది అని అన్నారు. కశ్చన్ పేపర్ ని మేదావుల చేత తయారు చేయబడుతుంది అని తెలిపారు. ఇందులో జిల్లా స్థాయి లో ప్రథమ ,ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఎస్.ఎఫ్.ఐ అంటే పోరాటాలే కాదు. ఇలాంటి అభినందనీయ కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ టాలెంట్ ప్రతిభ కనబరిచి గవర్నమెంట్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948154021 సంప్రదించగరు. ఈ కార్యక్రమం డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండల అధ్యక్షుడు వీరెందర్ నాయకులు మహేష్, వినయ్, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్ పై ఫిర్యాదు

**శాలిగౌరారం, విశాలభారతి:** మండలంలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేరువేరుగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాకాల సతీష్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు లోడంగి మహేష్,ఎస్సి సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెరమాండ్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపు లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



# బిజెపి కార్మికుల శ్రమని దోపిడీ చేస్తుంది

**చిట్యాల, విశాలభారతి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంట్రాక్టు లేబర్ విధానమును అన్ని రంగాల్లో పెంచి, కార్మికుల ను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల లో మంగళవారం మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డిని కలిసి ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు )సభ్యులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని, అందులో భాగంగానే రోజుకు ఎనిమిది గంటల పని విధానం కాకుండా తిరిగి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని, కొత్త ఉద్యోగాలకు అవకాశం లేదని విమర్శించారు.రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఆర్ నరసింహ, యూనియన్ నాయకులు జడల నరసింహ, పాల లక్ష్మయ్య,బాకీ అండాలు, మేడి శోభ ,ఉప్పలపల్లి ఇందిరమ్మ, పోకల ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేకల సంజీవరెడ్డి మృతి

- సానుభూతిని తెలియజేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**కురవి, విశాలభారతి :** కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మేక సంజీవరెడ్డి (70) సోమవారం సాయంత్రం మృతి చెందారు. హైదరాబాద్ ఎల్బీనగర్ లోని చిన్న కొడుకు సందీప్ రెడ్డి ఇంట్లో ఉన్న సమయంలో అస్వస్థతకు గురికాగా... ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంజీవరెడ్డి పెద్ద కుమారుడు మేక సునీల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి భూ సమస్యల సలహాదారుడుగా ధరణి కమిటీ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం సంజీవ రెడ్డి మృతదేహాన్ని హైదరాబాదు నుండి స్వగ్రామం అయ్యగారి పల్లికి తరలించి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక

- ఎల్ హెచ్ పి ఎస్ డోర్నకల్ టౌన్ ప్రెసిడెంట్ గా భూక్యా శేకర్ నాయక్



**డోర్నకల్, విశాలభారతి:** తన ఎన్నిక పట్ల జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్, జాతీయ నాయకులు హరి నాయక్, రాష్ట్ర కో కన్వీనర్ గుగులోతు భీమా నాయక్ అదే విధంగా డోర్నకల్ మండల అధ్యక్షులు షకీరాం గార్లకు ధన్యవాదాలు తెలిపారు. నేడు డోర్నకల్ మండల కేంద్రంలో జరిగిన (ఎల్ హెచ్ పి ఎస్) మండల ముఖ్య సమావేశంలో టౌన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ నూతన టౌన్ అధ్యక్షుడిగా డోర్నకల్ పట్టణానికి చెందిన భూక్యా శేకర్ నాయక్ నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేకర్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో టౌన్ అధ్యక్షునిగా అప్పగించిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు భీమా నాయక్,హరి నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో గిరిజన హక్కుల కోసం, జాతి శ్రేయస్సు కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తానని శేకర్ నాయక్ తెలిపారు.

# బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**తుంగతుర్తి, విశాలభారతి:** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మీద చెన్నూరు మాజీ శాసనసభ్యులు *బాల్క సుమన్ చేసినటువంటి వ్యాఖ్యల మీద తుంగతుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు. ఈ సందర్భంగా *తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు మాట్లాడుతూ *రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మీద చేసినటువంటి అహంకారపూరిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ పక్షాన ఏనాడు మాట్లాడని ఈ బానిస సుమన్ నేడు రేవంత్ రెడ్డిని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సబబు కాదని ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయం చేస్తే ఎక్కడ దొరికితే అక్కడ భరిత పూజా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, పెండెం రామ్మూర్తి, మండల వైస్ ప్రెసిడెంట్ బి ఎన్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## బాల్క సుమన్ ని అరెస్ట్ చేయాలి

- **బాల్క సుమన్ ని అరెస్ట్ చేయాలి**
- **ఎస్సీ సెల్ చైర్మన్ నల్ల శ్రీరామ్**

**దేవరుప్పుల, విశాలభారతి:** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ను అరెస్టు చేయాలని ఎస్సీ సెల్ చైర్మన్ నల్ల శ్రీరామ్ లిఖితపూర్వకంగా జిల్లా డీసీపీ సీతారాం కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడ్డ సీఎం రేవంత్ రెడ్డి పై చెప్పు చూపిస్తే మా కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే చెప్పుతో దేహశుద్ధి చేస్తారని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు కూతలు కూస్తున్నారని, తక్షణమే తనపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇటువంటి మాటలు మాట్లాడకుండా బుద్ధి చెప్పాలని లేదా భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనియెడల కాంగ్రెస్ కార్యకర్తలు చేతిలో దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు ఉప్పల అనిల్ కుమార్**

**దేవరుప్పుల, విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి గార్ల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పల అనిల్ మాట్లాడుతూ 1112020 వరకు పట్టబద్రులైన పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న పట్టబద్రులందరు తమతమ ఓటును ధరకాస్తు చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మరియ పాలకుర్తి అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ హాజరైనారు ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండలం అన్ని గ్రామల యూత్ అధ్యక్షులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నవారు.



## భద్రతగా ప్రయాణించాలి

**ఎస్సై దేగల వెంకటేశ్వర్లు**

**మోతె, విశాలభారతి:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం సింగరేణి పల్లి టోల్ గేట్ వద్ద 35వ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై దేగల వెంకటేశ్వర్లు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఆటోలో ట్రాలీ టాటా ఏసీలో బైక్ పై వివిధ వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు పరిమితి గల వేగంతో వాహనం నడపాలని డ్రైవర్ను కోరాలని ప్రయాణికులకు సూచించారు. బైకు నడిపే వ్యక్తులు తగు మాత్రం వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని వాహనదారులు రోడ్లపై అవగాహనతో వాహనాలు నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబులు రవికుమార్, నాగరాజు, రామ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రైతు పై దౌర్జన్యం

- **సాగు చేసే భూమిలో అక్రమంగా మట్టి తోలకం**
- **గత ప్రభుత్వ అధికారం అండతో అడ్డు అదుపు లేని అక్రమాలు**
- **దళితుడి భూమిపై కన్నేసి అక్రమగా మట్టి రవాణా**



**మోతె, విశాలభారతి:** మండల పరిధిలోని సిరికొండ గ్రామం లోని ఒక పేద రైతు సేద్యం చేసే భూమిలో అక్రమంగా మట్టి తరలించి లక్షలు దండుకొన్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది బాధిత రైతు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ గ్రామం లోని చివారు ఈదుల కుంట పరివాకం లోని సుమారు ఇరవై రెండు ఎకరాల భూమి లో సుమారు రెండు వందల మంది నిరుపేదల కుటుంబాలకు చెందిన వారు మూడు తరాలుగా ప్రభుత్వ భూమి ని సాగు చేసుకుంటూజీవనం సాగిస్తున్నారని ప్రతి సంవత్సరము వర్షాలు పడిన సమయంలో నీటి మునక కారణం తో వేసవి కాలంలో వరి పంట సాగుచేస్తున్నామని నీటి పారుదల కోసం బావి తీసుకొని బావి నీరు ద్వారా తాతల కాలము నుండి మోట బొక్కెన తో నీటి పారకం చేస్తూ పంటలు పండించిన్నారని వారి తండ్రి కరెంట్ మోటార్ తో పంటలు పండించినట్లు తెలిపారు. ప్రస్తుతం భావి లో మోటారు కు పైపు లు కూడా ఉన్నాయని చెప్పారు. నేను పొలం చేయకుండా గ్రామానికి యస్సీ కుటుంబాలకు స్మశాన వాటిక ను ఏర్పాటు చేయాలని నా పొలం లో మట్టి తరలించి నాకు ఉన్న కొంత భూమిని లేకుండా చేశారని వాపోతూ తెలిపారు. నాకు అన్యాయం చేయవద్దని వేడుకున్న ఇక్కడ నీకేం ఉందని గ్రామం లో కొంత మంది నాపై దౌర్జన్యం చేసి నన్ను కొట్టి బలవంతంగా మట్టిని తరలించి సుమారు గా మూడు లక్షల వరకు డి యన్ అర్ కంపెనీ వారివద్ద డబ్బులు తీసుకున్నారని చెప్పారు.



## సమ్మె నోటీస్ అందజేత

**సూర్యాపేట, విశాలభారతి:** ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కోసం సూర్యాపేట పట్టణంలో సుధాకర్ పివిసి,సువెన్ ఫార్మా కంపెనీల మేనేజర్ల కు మూర్తి, సైదులు కు సమ్మె నోటీసులను కార్మిక సంఘాల జిల్లా నాయకత్వం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐటీయూసీ బాధ్యులు నిమ్మల ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు 26 వేలు అమలు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, అధిక ధరలను నియంత్రించాలని, మతతత్వ ఫాసిస్టు విధానాలను తిరస్కరించాలని రైతు, కార్మిక సంఘాలు పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత బంద్ కు పిలుపునిచ్చాయని, దీనిలో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పట్టణంలోని అన్ని కంపెనీల కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిఐటియు జిల్లా నాయకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంచి ఫలితాలు సాధించాలి

**కెవిపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి**

**మునగాల, విశాలభారతి:** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. మంగళవారం నరసింహుల గూడెం గ్రామ వాస్తవ్యులు నందిపాటి శేఖర్ సహకారంతో జడ్పిహెచ్ఎస్ నరసింహులగుడెం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని అన్నారు. కష్టపడి చదివితేనె మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. మంచి ప్రయోజకులుగా మారి పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, గోపి, గ్రామస్తులు సోమపంగు వెంకటేశ్వర్లు, సోమపంగు నరసయ్య, మారం వుదయమ్మ, పోకల గామయ్య, సోమపంగు రమేశ్, వంశీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

**దేవరుప్పుల, విశాలభారతి:** సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామసూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తాలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడ్డ సిఎం రేవంత్ రెడ్డిపై చెప్పును చూపిస్తే మా కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే చెప్పుతో దేహశుద్ధి చేస్తారని,ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకోబడి ప్రజాపాలన అందిస్తున్న సిఎం రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఓటమిని జీర్ణించుకోలేక బలుపు మాటలు మాట్లాడుతున్నారని,తక్షణమే భేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని యెడల కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో దేహ శుద్ధి తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్,దేవరుప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్,మండల పార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని 331,280,8,13/ఇ గల సర్వే నెంబర్లోని ప్రభుత్వ గుర్తించి అక్రమ వెంచర్లను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని యువజన కాంగ్రెస్ నాయకులు రెవిన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై వెంటనే చెర్యలు తీసుకోవాలని అధికారిని కోరారు.



## మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు, విశాలభారతి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ లోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరు చేరుకుంటారు. అక్కడ చేప పిల్లల పంపిణీ చేపడతారు. ఉదయం 10:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం త్వరలో రాబోయే మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కూడలి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆరెకోడు తండాకు చేరుకుని గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు వెంకటగిరి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. అనంతరం ఒంటిగంటకు గుదిమళ్ల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుని.. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని అన్నారు.



## పార్కు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, విశాలభారతి :** కె పి హెచ్ బీ డివిజన్ పరిధిలోని ధనలక్ష్మి సెంటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న పార్కు పనులను మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్కు అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతున్నారని కొనియాడారు. మిగతాపనులు కూడా సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే చివరన కాంపౌండ్ వాల్ నిర్మించి ఆహ్లాదకరమైన మొక్కలు పెంచాలని, పిల్లలు ఆడుకోవడానికి ఇంకా ఏమైనా నూతన పరికరాలు కావాలంటే వెంటనే తెలపాలని సూచించారు.. అలాగే ప్రజలు కూడా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తూ ప్రతిరోజు కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని.. అందుకే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలతో ప్రతి డివిజన్లోనూ గత 10 ఏళ్లుగా పార్కులు, ఇండోర్ స్టేడియంలు నిర్మించుకుంటూ వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

- **కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి**
- **కేపీహెచ్బీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధ**

**కూకట్ పల్లి, విశాలభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను కే పి హెచ్ బీ కాలనీ కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం దగ్ధం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కే పి జి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద బల్కా సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేటట్లుగా ఉందనీ ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సంస్కార హీనంగా మాట్లాడారని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి చెప్పు చూపించడం మీ దురహంకారానికి నిలువెత్తు నిదర్శనమని ఎద్దేవా చేశారు. బల్క సుమన్ తన స్థాయిని మరిచి ముఖ్యమంత్రినీ విమర్శించడం తగదన్నారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్ వెంటనే ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పి, ఆయన మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎలక్షన్ కోఆర్డినేటర్ జుట్టా సునీల్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిష్టి ఫణీంద్ర కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, నాయకులు మల్లి, రాజు, సతీష్, విష్ణు, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**పి ఎ సి ఎస్ డైరెక్టర్ బొజ్జ జక్పల్ రెడ్డి**

**మాడుగుల, విశాల భారతి:** మాడుగుల మండల కేంద్రంలోని పి ఎ సి ఎస్ కార్యాలయంలో ఈరోజు నుండి మండలంలో భూమిని కలిగి ఉన్న రైతులు సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. ప్రవేశ రుసుము 500 రూపాయలు చెల్లించి పి ఎ సి ఎస్ కార్యాలయంలో 2 ఫోటోలు ఆధార్ కార్డు, భూమి పట్టా జిరాక్స్ కాపీలు అందజేసి సభ్యత్వం పొందవచ్చు అని పి ఎ సి ఎస్ పాలకవర్గం, చైర్మన్ సూదిని తిరుమల రెడ్డి తెలియజేశారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily




# బాల్కసుమన్ పై కేసు నమోదు చేయాలి

**బాల్కొండ, విశాల భారతి:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ పై కేసు నమోదు చేయాలని భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటివలే మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన అనుచిత వాక్యాలు చేసిన సందర్భంగా ఆయనపై కేసు నమోదు చేయాలని భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జే.జే నర్సయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కల్పన,అవినాష్, వాకా మహేష్, బొర్రన్న, చిన్నరెడ్డి, విక్రమ్, సేవాలాల్, అక్షయ్, దినేష్, నవీద్,సురేష్, లింబాద్రి పాల్గొన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

## సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి




**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పి తన మాటలని వెనక్కి తీసుకోవాలని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు నాగేంద్ర బాబు అన్నారు. మంగళవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్ ఆదేశాల మేరకు బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు, భీమ్‌గల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం అవినాష్ ఆధ్వర్యంలో భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ ఇటీవలే మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పైన అనుచిత వాక్యాలు చేసిన బాల్క సుమన్ పై కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి ఖండించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ వెంటనే క్షమాపణలు చెప్పాలి లేదంటే బాల్క సుమన్ ను రాష్ట్రంలో తిరగనివ్వకుండా ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి,డిసిసి ప్రదాన కార్యదర్శి కుంట రమేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జె.జె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీకి షాక్..!

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం?. ఇది గాని నిజమైతే పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లే అవుతుంది. ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపుకు అతను కుడా ఒక కారణమే. కాని రాజీనామా విషయం ఎంతవరకు నిజమో తెలియాల్సివుంది.



# నోరు అదుపులో పెట్టుకో.. లేకుంటే నాలుక చీరేస్తాం

## బాల్క సుమన్ కు యూత్ కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

**కల్వకుర్తి, విశాల భారతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వాఖ్యలను నిరసిస్తూ మంగళవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాపోతు అనిల్ గౌడ్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దాహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. దొర గడీల దగ్గర ఎంగిలి మెతుకులకి ఆశపడి బ్రతికే బాల్క సుమన్.. ఓడిపోయామన్న అక్కసుతో ప్రజా పాలనని అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచితంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. వెంటనే బాల్కసుమన్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బేషరతుగా బహిరంగ క్షమాపణ హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ళ హామీల అమలుపై ఏనాడు మాట్లాడని బానిస సుమన్, కేవలం దొర ఎప్పుడు రెచ్చగొడితే అప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ బ్రతికాడని అన్నారు. ఇలాగే అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడితే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాని యాదవ్, పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షాకీర్, కౌన్సిలర్లు పద్మ చిన్నా, బాలు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా, మండల సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అయితపాగ సంతోష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం

## ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్

**షాబాద్, విశాల భారతి:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని సర్దార్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్ నాయక్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ ఉన్నత పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ మునగపాటి స్వరూప నర్సింహులు మైకుసెట్తో పాటు మైక్రోఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు దాతల ప్రోత్సహం ఎంతో అవసరమని చెప్పారు. దాత మాజీ సర్పంచ్ మునగపాటి స్వరూప నర్సింహులు మాట్లాడుతూ.. పేద విద్యార్థులను ఆదుకునేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలకు మైకుసెట్ తో పాటు మైక్రోఫోన్ అందజేస్తామని జనవరి 26వ తేదిన హామీ ఇవ్వడంతో ఈ రోజు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణకుమార్, రవీందర్, జంగయ్య, శివరుమార్, కృష్ణయ్య, సుశీల, గిరిజ, సునీత, భారతి, విజయ శ్రీ, శశికళ, అంజిలమ్మ, కవిత, రోహిణి, మొహిన్, డాక్టర్ శంకర్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేపై లుక్ ఔట్ నోటీసులు



**హైదరాబాద్, విశాలభారతి:** బీఆర్ఎస్ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ ప్రజాభవన్ వద్ద బారికేడ్‌ను ఢీకొన్న కేసులో కుమారుడిని తప్పించడానికి షకీల్ సహకరించినట్లు గుర్తించిన పోలీసులు, కుమారుడుతో కలిసి దుబాయ్ పారిపోయినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేతో తన కుమారుని ఆచి ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ప్రగతి భవన్ వద్ద కారు ప్రమాదం విషయమై షకీల్ కు సహకరించి కుమారుని తప్పించేందుకు సహకరించిన పోలీసుల పైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ వేటు వేసిన విషయం తెలిసిందే. కాగా ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించినందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టగా, నిగూఢమైన సత్యాలు వెలుగులోకి రావడం, ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే షకీల్ తో పాటు తన కుమారుడి ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. షకీల్ షకీల్ తన కుమారుతో దుబాయ్ పారిపోయినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది, మీరు ఇరువురిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు దుబాయ్ పయనం అయ్యేందుకు అవకాశం ఉన్నట్లు సమాచారం.



# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కల్వకుర్తి, విశాల భారతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ దళిత కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పదవి కోల్పోయిన రెండు నెలల్లోనే బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, జిల్లా ఎస్సి డిపార్ట్ మెంట్, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు పర్ష పాకుల శేకర్, పట్టణ కాంగ్రెస్ ఎస్సి ఉపాధ్యక్షులు కరణ్ పాల్గొన్నారు.

# మియాపూర్ సీఐ సస్పెండ్

- మహిళతో అమర్యాద ప్రవర్తన
- విచారించి సస్పెండ్ చేసిన సిపి అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బాధితులను రక్షించాల్సిన పోలీస్.. బాధితులకు అండగా ఉండాల్సిన పోలీస్.. అందులోనూ సర్కిన్ ఇన్ స్పెక్టర్.. స్టేషన్ కు వచ్చిన మహిళా బాధితురాలితో ఆయనే అసభ్యకరంగా ప్రవర్తించాడు. భర్త కొడుతున్నాడు.. వేధిస్తున్నాడు..చర్యలు తీసుకోండి అంటూ ఓ మహిళ.. మియాపూర్ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కంది. విచారించి.. వివరాలు కనుక్కొని న్యాయం చేయాల్సిన మియాపూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ప్రేమ్ కుమార్.. ఆ బాధిత మహిళతోనే అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే..ఇటీవల తన భర్త వేధిస్తున్నాడంటూ సదురు మహిళ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వచ్చింది.ఇటీవల తన భర్త వేధిస్తున్నాడంటూ ఓ మహిళ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అయితే.. తన ఫిర్యాదు తీసుకోకుండా మహిళ పట్ల సర్కిన్ఇన్ స్పెక్టర్ ప్రేమ్ కుమార్ అసభ్యంగా వ్యవహరించాడు. దీంతో విసిగిపోయిన బాధితురాలు నేరుగా సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతికి ఫిర్యాదు చేసింది. సీపీ విచారణకు ఆదేశించగా... వేధింపులు నిజమని తేలటంతో.. సీఐ ప్రేమ్ కుమార్ ను సస్పెండ్ చేశారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో.. పది విద్యార్థులకు ప్రేరణ తరగతులు

## 7 వేల మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి:** విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్ చెరు, అమీన్ పూర్, రామచంద్రపురం మండలాలతో పాటు తెల్లాపూర్, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు జి.వి.ఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వీరేందర్ చే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ఇంట్లో ఫోన్లో, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వీరేందర్, డాక్టర్ పూర్ణ కృష్ణ, ఎంఈఓ రాథోడ్ లు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, పట్నం రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బాల్కసుమన్ సంస్కార హీనుడు

- ముఖ్యమంత్రికి చెప్పు చూపించడం ఇది మీ ఆహంకారానికి నిదర్శనం
- బాల్క సుమన్ మాట్లాడిన మాటలు వెంటనే వెన్నకి తీసుకోవాలి
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న తీరు అప్రజాస్వామ్యమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కసుమన్ కు సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేసే అర్హత లేదన్నారు.బాల్క సుమన్ లాంటి నాయకులు మాట్లాడే బాష తీరు మారకపోతే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని నాయకులు మండిపడ్డారు.బీఆర్ఎస్ నాయకుల తీరు ప్రజలు అసహ్యించుకునేట్లు ఉందని,బీఆర్ఎస్ నాయకుల వ్యవహారాలు చూస్తుంటే త్వరలోనే జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తిరగబడుతారని,ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలిని సూచించారు .ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ సీనియర్ నాయకులు జేరిపేటి జైపాల్ గారు,శేరిలింగంపల్లి కోర్దినేటర్ రఘునందన్ రెడ్డి,మహిపల్ యాదవ్,యాదయ్య గౌడ్,కటా నర్సింహ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,విజయ్ భాస్కర్ రెడ్డి,సంగారెడ్డి ,ఆశీల శివ కుమార్,కృష్ణ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్,హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు రేణుక,లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్,చందనగర్ డివిజన్ అధ్యక్షులు అలీ బాబా,చేవెళ్ల లోకసభ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ,హరి కిషన్,దుర్గ దాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివస్వాముల పూజలు



**కల్వకుర్తి, విశాల భారతి:** కల్వకుర్తి పట్టణంలోని గురుస్వామి జంపుల పర్వతాలు గృహంలో శివ పటం పూజ కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివునికి అభిషేకాలు, శతనామవలి, బిల్వష్టకం, లింగాష్టకం, శివాష్టకం, శివ పంచాక్షరీ మంత్రాలతో పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి దాదాపుగా 50 మంది స్వాములకు అన్నదానం నిర్వహించారు. మాలలు ధరించడం వల్ల మానసిక ప్రశాంతత, దైవభక్తి పెరుగుతుందని, కొన్ని నియమ నిబంధనలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వీరబ్రహ్మ స్వామి, శ్రీకాంత్, రామరాజు, మధు, అంజి, శివశంకర్, మహేష్ గౌడు, శివకుమార్, తిరుపతయ్య, అంజి, శివ స్వాములు, హనుమాన్ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




# చీట్ ఫండ్స్ పేరుతో మోసం

- రూ.200కోట్ల తో జంప్
- సమత మూర్తి చిట్ ఫండ్స్ పేరుతో భారీ టోకరా

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని భారీ మొత్తంలో జనాలకు కుచ్చు టోపీ పెట్టి చిట్ ఫండ్ నిర్వాహకులు ఉడాయించిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. వందల మంది బాధితులు,2 నెలల క్రితం మాదాపూర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకొలేదని సమాచారం. బాధితులు సైబరాబాద్ సిపి అవినాష్ మహంతిని ఆశ్రయించగా ప్రాథమిక సమాచారం మేరకు సమత మూర్తి చిట్ ఫండ్ పేరుతో జనాల వద్ద నుండి సుమారు రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల మేర వసూలు చేసి బిచానా ఎత్తేయడంతో బాధితులు గత రెండు నెలల క్రితమే మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయినా పోలీసులు కేసు నమోదు చేయక పోవడంతో మంగళవారం వందలాది మంది బాధితులు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతిని ఆశ్రయించారు.దీంతో వెంటనే స్పందించిన సీపీ, సమతమూర్తి చిట్ ఫండ్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని ఆదేశించారు. మాదాపూర్ పోలీసులు వెంటనే సమతమూర్తి చిట్ ఫండ్ కు సంబంధించిన శ్రీనివాస్, రాకేష్, గణేష్ జ్యోతి అనే వారిపై కేసులు నమోదు చేసి శ్రీనివాస్, రాకేష్ ను అదుపులోకి తీసుకున్నారు. గణేష్,జ్యోతి అనే మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం.

